

## చెప్పుకోండి

- చీకటింట్లో జడల దయ్యం?

  **- ఉట్టి**

- పైన పచ్చ ఏనుగు, లోన తెల్ల పీనుగు?

  **- అరటికాయ**

- పగలు తపస్వి, రాత్రి పండ్ల తోటలో రాక్షసి!?

  **- గబ్బిలం**

## పెద్దల మాట



మంచి మనిషికి ఏ హానీ జరగదు. బతికుండగా కానీ, చనిపోయిన తర్వాత కానీ.

**- సోక్రటీస్**

## దారి చూపండి



**కింద ఉన్న లామా.. తన స్వస్థలానికి చేరే దారి చూపండి.**

## పూరించండి




**బొమ్మల ఆధారంగా ఖాళీలను పూరించండి.**

## మీకు తెలుసా?

# ఎంత పెద్ద చెట్టో!



ప్రపంచంలోనే అతిపెద్ద చెట్లయిన సీక్వోయా వృక్షాలకు ప్రసిద్ధి చెందినవి అమెరికాలోని కాలిఫోర్నియా అడవులు. భూమండలం మీదే అతిపెద్ద చెట్టు సీక్వోయా జాతికి చెందిన జెనరల్ షెర్మన్ కూడా ఈ అడవుల్లోనే ఉంది. దాదాపు 2,000 ఏండ్లకు పైగా చరిత్ర కలిగిన ఈ చెట్టు ఎత్తు 275 అడుగులు. కిందిభాగంలో మాను చుట్టుకొలత ఏకంగా 102 అడుగులు ఉంటుంది. ఇక వ్యాసం చెట్టు మొదలు దగ్గర 36 అడుగుల వరకు ఉంటుంది. ఈ అడవుల్లో జెనరల్ షర్మన్ ఒక్కటే కాదు ఇలాంటి పెద్ద చెట్లు చాలానే ఉంటాయి. ఈ అడవుల్లో ప్రతీ 6 నుంచి 35 ఏళ్ల కాలంలో స్వల్ప స్థాయి నుంచి ఓ మోస్తరు వరకు కార్చిచ్చులు ప్రబలుతూ ఉంటాయి. అప్పుడప్పుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడతాయి. ఈ మంటల నుంచి పురాతనమైన భారీ వృక్షాలను కాపాడటానికి అగ్నిమాపక సిబ్బంది ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటారు. ఇక, సీక్వోయా చెట్లకు సహజంగానే మంటలను తట్టుకొనే గుణం ఉంటుంది. అయినప్పటికీ కార్చిచ్చుల సమయంలో... అగ్నిమాపక సిబ్బంది జనరల్ షెర్మన్‌తో పాటు మరికొన్ని అతిపెద్ద చెట్లను కాపాడటానికి వాటి మొదళ్లను నిప్పును తట్టుకొనే అల్యూమినియం దుప్పట్లతో కప్పేస్తారు.

## తెలుగు కథ

మేకపాలు

ఒకపారి పొద్దుగాలనే ఓ తిక్కోడు పాలు దేనీకి పాలాయినె తానికి వోయిండు. ''ఇగో.. ఇండ్ల అయిదు శేర్ల బర్రెపాలు వోయి!'' అంట శేరు డబ్బా ఇచ్చిండు. ఆ డబ్బాను చూసిన పాలాయినె.. ''అరే! ఇండ్ల అయిదు శేర్ల బర్రెపాలు వట్టయి! డబ్బ శిన్నగుంది గదా!'' అంట అన్నడు. మనోడు బాగ సోంచాయించి.. ''అట్లనా! అయితే మేక శిన్నగుంటది గదా! అయిదు శేర్ల మేకపాలు వోయి! ఈ డబ్బాల వడుతయి!'' అంట అన్నడు. దాన్కి పాలాయినె నెత్తంత వీక్కున్నడు.

# మేకపాలు

... పత్తిపాక మోహన్



## టంగ్ ట్విస్టర్స్

Six sick hicks
nick six slick bricks with picks
and sticks

## పద్యం - భావం

**కులములో నొకడు గుణవంతుడుండిన**
**కులము వెలయువాని గుణముచేత**
**వెలయు వనములోన మలయజం బున్నట్లు**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** అడవిలో ఒక మంచిగంధపు చెట్టు ఉంటే.. అది అడవి మొత్తానికీ తన సుగంధాన్ని వ్యాపింపజేస్తుంది. అలాగే, వంశంలో ఒక్కడు ఉత్తముడు ఉన్నా.. అతని గుణాలతోని ఆ వంశం మొత్తానికీ మంచిపేరు వస్తుంది.